
# జాంపండు

## ఎన్. శివనాగేశ్వరరావు



విశాఖపట్టణం నుంచి గోదావరి ఎక్స్‌ప్రెస్ బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. వంశీ రిజర్వ్‌డ్ కోచ్‌లో కూర్చుని ఉన్నాడు.

బయట నిలబడి ఉన్న రాజశేఖరం, కొడుకుతో ''వంశీ! రవళి విషయం మరొక్కసారి ఆలోచించు. నువ్వు ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే మేమంతా సంతోషిస్తాం. అలాగని నిన్ను బలవంతం చేయం. నీకిష్టమైతేనే ఈ పెళ్లి జరుగుతుంది'' అన్నాడు

''అలాగే నాన్నగారూ!'' అన్నాడు వంశీ.

సిగ్నల్ పడింది. ట్రెయిన్ బయలుదేరడానికి సిద్ధమవుతూ కూత కూసింది. ''కొత్త ఉద్యోగం, కొత్త ప్రదేశం. జాగ్రత్త!'' హెచ్చరించాడు రాజశేఖరం. వంశీ మౌనంగా తలపంకించాడు. ట్రెయిన్ కదిలింది.

వంశీ కనిపించేతవరకూ తండ్రి చేయి ఊపాడు.

ఆ తరువాత సీటుకి జేరగిలబడి కళ్ళు మూసుకున్నాడు. అతని ఆలోచనలు రవళివైపు పరుగుతీశాయి. రవళి తండ్రి రాఘవ, వంశీ తల్లి శారద స్వయానా అన్నా చెల్లెలు. రవళి, వంశీకి మరదలవుతుంది. రవళి, వంశీ చిన్నప్పటి నుంచి మంచి ఫ్రెండ్స్. ఒకరంటే ఒకరికి గొప్ప ఇష్టంగా ఉండేది. అప్పట్లో అంతా ఒక పల్లెటూరులో ఉండేవారు.

రవళికి బావంటే ప్రాణం. ''బావా! బావా!'' అంటూ క్షణం కూడా వదిలేది కాదు. అప్పట్లో రవళికి జాంపళ్ళు అంటే చాలా ఇష్టం. వంశీ చెట్టెక్కి జాంపళ్ళు కోసిచ్చేవాడు. ఎన్ని పళ్ళు కోసిచ్చినా తినేసి ఇంకా కావాలనేది.

అది చూసి ఆ పిల్లకు 'జాంపండు' అని పేరు పెట్టి ఏడిపించేవాడు వంశీ.

వంశీ, రవళిని ఎంత ఏడిపించినా ఆ పిల్ల బావమీద అలిగేదికాదు. క్షణం వదిలేది కాదు.

బంధువులందరూ వంశీ, రవళి కాబోయే మొగుడు పెళ్లాలుగానే భావించేవాళ్ళు. ఆ అభిప్రాయం రవళి చిన్నారి హృదయంలో బలపడిపోయింది.

రవళికి చదువుమీద అంత ఆసక్తి ఉండేదికాదు. వంశీ మాత్రం ఎప్పుడూ చదువులో ఫస్ట్ ఉండేవాడు. ఇంటర్ చదవడానికి వంశీ పట్నం వెళ్లవలసి వచ్చింది. రవళి మాత్రం మరిక చదవలేనని చెప్పి టెన్త్‌తో చదువుమానేసింది.

రవళి తండ్రి రాఘవకు వ్యాపారం చేయాలని బుద్ధి పుట్టింది. పొలం అమ్మి హైదరాబాద్ వెళ్లి మిత్రులతో వ్యాపారం మొదలుపెట్టాడు. అక్కడ స్థిరపడదలచి కుటుంబంతో బయలుదేరిపోయాడు. అంతటితో రవళి, వంశీల మధ్య దూరం పెరిగింది.

డిగ్రీ చేస్తుండగా వంశీ అభిప్రాయాలు కొన్ని మారాయి. ఈరోజుల్లో భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్థులైతే ఆర్థికపరిస్థితి బాగుంటుందన్న అభిప్రాయం అతనిలో బలపడింది. మంచి ఉద్యోగం సంపాదించిన తరువాత, ఉద్యోగస్తురాలిని పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

అయితే అతని మనసులో రవళి రూపం సంపూర్తిగా చెరిగిపోలేదు. మంచి భవిష్యత్ కోసం, అంతగా చదువుకోని రవళిని మరచిపోవాలనుకున్నాడు.

ఎప్పుడైనా తల్లిదండ్రులు 'రవళితో నీ పెళ్లి జరిపిస్తాం' అన్నప్పుడు వంశీ ''నేను ఉద్యోగస్తురాలినే చేసుకుంటాను. రవళిని చేసుకోను'' అని ఖచ్చితంగా చెప్పేవాడు.

వంశీ అభిప్రాయం రవళి తల్లిదండ్రులకు, రవళికి

**A** అడల్ట్స్ ఓన్లీ కథ!

కూడా తెలిసింది. ఆమె తల్లిదం( )లు 'మరిక బావను మరి పో' అని
చెప్పారు. రవళి అలా మరిచిపోలే పోయింది.
వంశీకిబ్యాంక్ ఉద్యోగం వచ్చిం . హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఎలాగూ
రవళి వాళ్ళు అక్కడే ఉంటున్నా( కాబట్టి రూమ్ దొరికే వర కూ అక్కడే
ఉండమని అతని తల్లిదండ్రులు ప్పారు. మొదట వంశీ అం కు ఒప్పుకో
లేదు. ''అలా ఉంటే మరలా ర తో పెళ్లి ప్రస్తావన వస్తుంది. నాకిష్టం
లేదు. అందుకే ఏదైనా హోటల్‌ ఉంటాను'' అని చెప్పాడు.
అందుకు వంశీ తల్లి ఒప్పుకోలే . ''నీవు పెళ్లి చేసుకోకపో
మానేయి. అందుకని రక్తసంబం ం తెంచుకుంటామా? నీవు వేరే
గది చూసుకునేంతవరకూ మా న్నయ్య ఇంట్లో ఉండి తీర
లసిందే! లేకపోతే మా సంబంధ తెగిపోతుంది. నేను మరిక
వాళ్ల ముఖం చూడలేను'' అంది

ఇక వంశీకి తప్పలేదు. ''వీలయ ంత త్వరగా రూమ్
చూసుకుని వెళ్లిపోవాలి. అప్పటి రకూ రవళి ఇంట్లో
ఎలాగోలా గడిపేయాలి'' అని )యించుకున్నాడు.
గోదావరి ఎక్స్‌ప్రెస్ విజయవాడ స్టేషన్ దాటింది.
రవళిని చూసి అయిదేళ్ళు దా ంది. ఇప్పటికి మనిషి
మారి ఉంటుంది. రవళి చాలా ందంగా ఉందని
అమ్మ చాలాసార్లు చెప్పింది. తన రవళిని పెళ్లాడే
ఉద్దేశ్యం లేదని ఆమెకు తెలిసే ఉ డాలి. ఇంకా ఆశలు
పెట్టుకుని ఉంటుందా? ఒకవేళ వళి పెళ్లి ప్రస్తావన
తెస్తే ఖచ్చితంగా కుదరదని చెప్పే( ాలి అనుకు
న్నాడు వంశీ. రవళి ఆలోచనలత అతనికి
సరిగా నిద్ర పట్టలేదు. తెల్లవారిం .
గోదావరి ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్
చేరింది. వంశీ ఆటోలో రాఘవ
ఇల్లు చేరాడు. ఇంటి ముందు
ఆటో ఆగిన చప్పుడు వినిపించ
గానే రవళి పరుగులాంటి నడ
కతో బయటకు వచ్చింది.

ఆటోలోంచి దిగుతున్న వంశీ
చూడగానే ''హాయ్ బావా? బా
న్నావా?'' అని పలకరించింది.
''బాగున్నాను'' చిరునవ్వుతో
బదులు పలికాడు వంశీ.
ఆమె, అతని చేతిలోని సూట్ ే
అందుకుంటూ ''ఉదయం ను )
మేమంతా ఈ దొరగారి రాక కో ం
కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదుర చూ
స్తున్నాం'' అంది.
''ఎందుకంతగా ఎదురుతెన్నుల ?
ఫోన్ చేసినవాడిని, మీ ఇంటికి ర ండా
పోతానా?'' అన్నాడు వంశీ.
''ఏమో బాబూ! స్థిరత్వం లే బుద్ధి
కదా? ఏ క్షణాన ఏం మార్పులు స్తాయో
ఎవరికి తెలుసు?'' అంది రవళి.
ఆమె నిష్టూరాన్ని అర్థం చేసుక ప్న వంశీ
ఏం మాట్లాడలేదు. అంతలో ర తండ్రి
రాఘవ ఎదురొచ్చి ''ఏం వంశీ! గున్నావా?''



అని పలకరించి ''అమ్మా! రవళీ! బావకు గది చూపించు'' అని పురమాయిం
చాడు.

రవళి, వంశీకి గది చూపించి అక్కడే సెటిలైపోయింది. అది గమనించిన వంశీ తనూ కుర్చీలో కూర్చుంటూ ''నిన్ను చూసి అయిదేళ్లపైనే అయింది ఎలా ఉన్నావు?'' అన్నాడు.

''అది నీవు చెప్పాలి బావా? అప్పటికంటే అందంగా ఉన్నానా?'' అంది రవళి చిలిపిగా.

ఆమె పట్ల పేరుకుపోయిన స్తబ్దతతో వంశీ, రవళిని అంతగా గమనించలేదు. ఆమె ప్రశ్నతో కాసింత ఆసక్తితో రవళిని పరిశీలించాడు. విశాలమైన కళ్ళు, కాటుక దిద్దకపోయినా నీటిలోని చేపల్లా మెరుస్తు న్నాయి. సూటిగా ఉన్న ముక్కు, పల్చటి చెక్కిళ్ళు, ఎర్రటి పెదవులు. నవ్వితే తళు క్కున మెరిసే పలువరుస. చూడగానే ఆక ట్టుకునే ఉన్నతమైన వక్షద్వయం. సన్నటి నడుము. పసిడి

## మహిమా చౌదరి ఒపీనియన్ పోల్

అజయ్ దేవ్‌గన్: జస్ట్ లైక్ ఫ్రెండ్
నానా పటేకర్: జస్ట్ లైక్ బోయ్ ఫ్రెండ్
ఎఫయిర్స్: ట్రాష్... బుల్‌షిట్
బ్యూటీ పాయింట్: ఈచ్ అండ్ ఎవ్రీ పాయింట్
ఎక్స్‌పోజింగ్ : లేకిటీజీ పాలసీ
ఫినిషింగ్ టచ్: మై స్టైల్

-వినత

వన్నె చాయ. టోటల్‌గా రవళి మెరుపుతీగలా ఉంది.

'పరిపూర్ణమైన యవ్వనదశ రవళి అందానికి మరింత వన్నె తెచ్చింది' అనుకున్నాడు వంశీ.

''ఏం బావా! అందంగా ఉన్నానో, లేదో చెప్పమంటే అంతగా చూడాలా?'' అంది రవళి.

''సారీ!'' అన్నాడు వంశీ ఆమె అందంలోతుల నుంచి బయటపడుతూ.

''సారీ ఎందుకు? ఈ అందం నీ కోసమే దాచాను కదా!'' అంది రవళి కొంటెగా. ఆమె భావం గ్రహించిన వంశీ ''రవళీ! అందరితో చెప్పేసాను. నిన్ను పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదని. నీ మనసులో అటువంటి ఊహ ఉంటే చెరిపేసుకో!'' అన్నాడు.

''నన్నెందుకు పెళ్లిచేసుకోవు?'' నిలదీసింది రవళి.

''నాకు చదువుకున్న అమ్మాయి, ఉద్యోగం చేస్తున్న అమ్మాయి కావాలి'' అన్నాడు వంశీ. రవళి, వంశీ వంక దెబ్బ తిన్నట్టు చూసింది. ''బావా! ఆ మాట ముందే చెప్పి ఉంటే నేను నీకంటే బాగా చదివేదాన్ని కదా! ఎందుకు చెప్ప లేదు?'' అంది. రవళి కన్నుల్లోని తడిని చూసి వంశీ కాస్తంత తడబడ్డాడు.

''బావా! ప్లీజ్ నాకోసం కొంచెం ఓపికపట్టు. ప్రయివేట్‌గా డిగ్రీ పూర్తిచేసి తప్పకుండా ఉద్యోగం సంపాదిస్తాను. అంతేగాని నన్ను పెళ్లి చేసుకోను అని మాత్రం అనకు'' అంది రవళి.

అంతలో రవళి తల్లి అటుగా వచ్చి ''బావను స్నానం చేయనీవే రవళీ! అప్పుడే సోది మొదలుపెట్టకు'' అని మందలించింది.

రవళి మౌనం వహించింది.

వంశీ ఫ్రెష్‌గా స్నానం చేసి వచ్చాడు. తల తుడుచుకుంటూ ఉండగా వంశీ దృష్టి గోడమీద ఉన్న ఒక ఫొటో మీద పడింది. ఆ ఫొటోలో ఒక చిన్నపాప, బాబు ఉన్నారు. ఆ బాబు, పాపకు జాంపండు అందిస్తున్నాడు. ఆ ఫొటోలో తను, రవళి అని గ్రహించాడు వంశీ. అతని మనసులో గతం మెదిలింది. చిన్ననాటి జ్ఞాపకాలతో వంశీ హృదయం ఆర్ద్రమయింది.

అంతలో రవళి కాఫీ పట్టుకొచ్చింది. వంశీ ఫొటో వంక చూడ్డం గమనించి ''బావా! అప్పట్లో నీవు నన్ను 'జాంపండు' అని ఏడిపించేవాడివి గుర్తుందా? నాకెంతో ఇష్టమైన జాంపళ్ళు తినడం మానేసాను'' అంది రవళి.

''ఎందుకని?'' కుతూహలంగా అడిగాడు వంశీ.

''నీవు నీ చేత్తో జాంపండు తినిపించేవరకూ తినకూడదని ఒట్టు పెట్టుకున్నాను'' అంది రవళి.

రవళి హృదయంలో తన మీద పెంచుకున్న ప్రేమకి వంశీ విచలితుడయ్యాడు. ఒక్క క్షణం మాత్రమే! అంతలో ఉద్యోగస్తురాల్ని వివాహమాడాలన్న తన నిర్ణయం జ్ఞప్తికి వచ్చాక అతని మనసు కఠినంగా మారిపోయింది.

వంశీ డ్రెస్ చేసుకుని, బ్రేక్‌ఫాస్ట్ పూర్తిచేసి డ్యూటీలో జాయిన్ అవడానికి బయలుదేరుతుంటే రవళి తల్లి జానకమ్మ ''రవళీ! బావకు ఎదురురామ్మా!'' అంది.

రవళి ఎదురువచ్చింది. వంశీ దగ్గరకు రాగానే అతని భుజానికి చిన్నగా డాష్ ఇచ్చి ''ఆల్ ది బెస్ట్ బావా!'' అంది. ఆమె స్పర్శకు వంశీ తీయని అనుభూతికి గురయ్యాడు. ఆ సాయంత్రం ఆఫీస్ నుంచి వచ్చిన వంశీ ఏం తోచక రవళి దగ్గర ఏవైనా నవలలు ఉన్నాయేమో చూడాలని ఆమె గదికి వెళ్లాడు. రవళి లేదు. బీరువాలో గాలిస్తుంటే ఒక పుస్తకం కనిపించింది. తీసిచూస్తే అందులో తన ఫొటో కనిపించింది. ఆ పుస్తకం నిండా రామకోటిలా 'వంశీ...వంశీ' అని వంశీ పేరు అందంగా వేల సంఖ్యలో వ్రాయబడి ఉంది. అది చూసి వంశీ అచ్చెరువొందాడు. అతనా పుస్తకం మరలా భద్రంగా బీరువాలో పెట్టి వెనుతిరిగాడు.

రవళి గురించి అత్తయ్యను అడిగితే 'ఎప్పుడూ లేదు హఠాత్తుగా ప్రైవేట్‌గా బి.ఏ చదవాలని మొదలుపెట్టింది. ఆ పనిమీదనే ఎవరో ట్యూషన్ మేష్టార్ని కలవడానికి వెళ్లింది'' అని చెప్పింది.

రవళి హఠాత్‌గా ఆ నిర్ణయం ఎందుకు తీసుకుందో వంశీ గ్రహించాడు. ఎందుకో ఆ క్షణం వంశీ గిల్టీగా ఫీలయ్యాడు. అతనికి రవళిని చూడాలన్న కోరిక పుట్టింది.

రవళి రావడం బాగా ఆలస్యమయింది. ''ఎలా ఉంది ట్యూషన్'' అడిగాడు వంశీ.

''అప్పుడే తెలిసిపోయిందా? నేను తలచుకుంటే ఏదైనా సాధిస్తా బావా!''

వంశీ తన గదిలో పడుకుని టీవీ చూస్తున్నాడు. రవళి అతని గదిలోకి వచ్చి కూర్చుని ''బావా! మా ట్యూషన్ మాష్టారు చాలా మంచివాడు. నేను చదువు మొదలుపెట్టిన కొద్దిసేపటికే నాలాంటి బ్రిలియంట్ స్టూడెంట్‌ని ఇంతవరకూ చూడలేదని కాంప్లిమెంట్ ఇచ్చాడు'' అంది.

''అందమైన ఆడపిల్లలను అలానే కాంప్లిమెంట్స్ ఇచ్చి వలలోకి లాగుతారు జాగ్రత్త!'' అన్నాడు వంశీ అసూయగా. ఆ తరువాత అతనికే ఆశ్చర్యమేసింది ఎందుకలా అసూయపడ్డానా? అని.

**ఆసక్తితో రవళిని పరిశీలించాడు. విశాలమైన కళ్ళు, సూటిగా ఉన్న ముక్కు, పల్చటి చెక్కిళ్ళు, ఎర్రటి పెదవులు. నవ్వితే తటుక్కున మెరిసే పలువరుస. చూడగానే ఆకట్టుకునే ఉన్నతమైన వక్షద్వయం. సన్నటి నడుము. పసిడి వన్నె చాయ. టోటల్‌గా రవళి మెరుపుతీగలా ఉంది.**

''నా గురించి జాగ్రత్తలు నీకెందుకులే బావా!'' అని రవళి బయటకు వెళ్లడానికి నాలుగడుగులు వేసింది. మరలా వెనక్కి వచ్చి ''థ్యాంక్స్ బావా! నేను అందమైన ఆడపిల్లనని కాంప్లిమెంట్ ఇచ్చినందుకు'' అని తుర్రుమంది.

ఆ తరువాత రెండు రోజులు రవళి, వంశీకి కనిపించలేదు. ఎప్పుడు అడిగినా ''ట్యూషన్‌కి వెళ్లింది'' అన్న సమాధానమే వచ్చింది.

ఒకరోజు రాత్రి భోజనాల దగ్గర దొరికింది రవళి. ''ఎంతవరకూ వచ్చింది ట్యూషన్?'' అని అడిగాడు వంశీ. అప్పుడు వాళ్లిద్దరే ఉన్నారు.

''ఏం చెప్పను బావా! మా ట్యూషన్ మాష్టారు మంచివాడనుకున్నానుగాని గొప్ప చిలిపి. ఈ రోజు క్లాసులో 'సృష్టిలో అన్నింటికంటే మధురమైనది ఏమిటో తెలుసా?' అని ప్రశ్నించి నా అధరాల వంక చూపించాడు'' అంది రవళి సిగ్గుపడుతూ.

''వాడు చెప్పేది ఎకనమిక్సా? సెక్సా?'' అన్నాడు వంశీ కోపంగా.

''అంత కోపమెందుకు బావా? నీవు గుర్తించని స్పాట్స్ అతను గుర్తించాడు. ఇంటెలిజెంట్ ఫెలో!'' అంది రవళి హుషారుగా.

వంశీ గుండె మండింది. ''రవళీ! నీవిక ఆ ట్యూషన్ మానేసేయి'' అన్నాడు.

''నీ మాట నేనెందుకు వినాలి? నీవేం కట్టుకున్న మొగుడివా?'' అంది రవళి. మరదలి వంక ఉక్రోషంగా చూసాడు వంశీ.

''అన్నట్లు నీకింకో విషయం చెప్పడం మరిచిపోయాను బావా! మా ట్యూషన్ మాష్టారు పెళ్లి ప్రపోజల్ కూడా చేశాడు. నీవెలాగూ నన్ను పెళ్లి చేసుకోనని చెప్పేసావు. అందుకే సరే అందామనుకుంటున్నాను. థ్యాంక్స్ బావా! నీవల్లనే నాకు మంచివరుడు దొరికాడు'' రవళి భోజనం దగ్గర నుంచి లేచింది.

వంశీకి మనసంతా దిగులుగా అనిపించింది. ఆ రాత్రి నిద్రపట్టలేదు. అది అతనికే ఆశ్చర్యం అనిపించింది. రవళిని తనే కాదన్నాడు. ఆ అమ్మాయి ఎలా పోతే తనకేం? అనుకుంటే మనసు ఒప్పుకోలేదు.

చిన్ననాటి జ్ఞాపకాలు మనసు నిండా పరుచుకున్నాయి. రవళి కోసం జామచెట్టు ఎక్కి జాంపళ్ళు కోయడం, అన్నీ ఒకటొకటిగా తలపునకొచ్చాయి. అతి విలువైనది చేజారిపోతున్న ఫీలింగ్ కలిగింది.

మరునాడే వంశీ విశాఖపట్టణం ఫోన్ చేసి తల్లిదండ్రులను రప్పించాడు. పెళ్లి మాటలు జరిగాయి. అందరికీ ఆశ్చర్యం... ఆనందం!

పెళ్లి ఘడియ వచ్చింది. వంశీ, రవళి మెడలో మూడుముళ్ళు వేసాడు.

''బావా! మా ట్యూషన్ మాష్టార్ని చూపించనా?'' అడిగింది రవళి గుసగుసగా.

''ఎక్కడ?'' చిరుకోపంగా అడిగాడు వంశీ.

''అదుగో అతనే నా హీరో!'' రవళి పెళ్లిపందిట్లో కూర్చున్న ఒక వ్యక్తిని చూపించింది.

అతను ప్రక్కనున్న వ్యక్తితో నవ్వుతూ మాట్లాడుతున్నాడు. వయసు అరవై పైచిలుకు ఉంటుంది. నవ్వుతున్నప్పుడు బోసినోరు స్పష్టంగా కన్పిస్తున్నది.

వంశీ ఎవరికీ కనిపించకుండా రవళి భుజం గిల్లి ''అమ్మదొంగా! ఎంత మోసం చేశావు?'' అన్నాడు.

శోభనం నాటి రాత్రి ''బావా! మీ మగాళ్లకు చేతిలో ఉన్న జాంపండు విలువ తెలియదు. అది చేజారిపోయే క్షణానే ఆ విలువ గ్రహిస్తారు. అవును కదూ!'' అంది.

వంశీ, రవళి కన్నుల్లోకి ఆరాధనగా చూస్తూ ''ఈ జాంపండు నా స్వంతం. మరొకరికి దక్కనిస్తానా?'' అంటూ ఆమెను కౌగిలిలోకి తీసుకున్నాడు. ★